తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
పేజీలు : 08 | గురువారం 19 డిసెంబర్ 2024
Follow :

## సమస్యలుంటే లోక్ అదాలత్ దృష్టికి తీసుకురావాలి

**ఏనుగొండలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన సదస్సు**






**మహబూబ్‌నగర్ బ్యూరో (జనం సాక్షి) :** రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు, జిల్లా జడ్జి బి. పాపిరెడ్డి ఆదేశానుసారం మహబూబ్‌నగర్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మహబూబ్‌నగర్‌లోని ఏనుగొండ గ్రామపంచాయితీ కార్యాలయంలో న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి డి. ఇందిరా ముఖ్య అతిగా పాల్గొని మహిళల చట్టాలపై, లీగల్ సర్వీసెస్ ఆక్ట్, ఫోక్సో యాక్ట్, డిబిసి చట్టాల గురించి ఆమె వివరించారు. బాలల హక్కులు, భాధ్యతలు, ఫ్రీ లీగల్ ఎయిడ్‌లపై అవగాహన కల్పించారు. ఎవరికైనా ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే లోక్ అదాలత్ దృష్టికి తీసుకురావాలని రాగలరని, లోక్ అదాలత్‌లోని అడ్వకేట్‌లు సలహాలు, సూచనలు ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ జరీనా బేగం, మహబూబ్ నగర్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ సతి సౌజన్య, కౌన్సిలర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**కడవేరుగు ఇందిరమ్మ ఇండ్ల సర్వే**



**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 18 :** ఇండ్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ చేర్యాల మండల నాయకులు ఆరుట్ల వినీత్, తాళ్లపల్లి రమేష్ లు అన్నారు. బుధవారం చేర్యాల మండలం కడవేర్గు గ్రామ శాఖ అధ్యక్షుడు భాగోతం బాలచంద్రం అధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే కార్యక్రమం గ్రామ కార్యదర్శి తో కలసి అర్హుల వివరాలను నమోదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 2004 నుంచి 2014 వరకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత అది కేవలం ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వందే అని ఆ తర్వాత వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి మన కడవేర్గు గ్రామానికి ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా మంజూరు చేయలేని, ఇల్లు లేని నిరుపేదలుగా మిగిల్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని వారు అన్నారు. పక్కాగా ఇందిరమ్మ ఇళ్ల యాప్ అనర్హులను ఏరివేసేందుకు ముమ్మర సర్వే అర్హులను గుర్తించేందుకు ఇంటింటి సర్వే రేవంత్ రెడ్డి సీఎం పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ ఇళ్ల మంజూరు చేస్తుందన్నారు. ఇండ్ల వద్దకు అధికారులు వచ్చినప్పుడు మీ అధార్,సెల్ నంబర్ నమోదు చేయగానే ఆటోమేటిక్ గా ఆ వివరాలు వస్తాయని, ఈ సర్వే ద్వారా ధరకాస్తుదారుల నుంచి అనర్హులను ఏరివేసి అర్హుల జాబితా రూపొందిస్తారని తెలిపారు. ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిరటీ విజయ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొమ్మినేని నరేందర్, గదరాజు కృష్ణవేణి, సుదర్శన్, గదరాజు బిక్షపతి, కొమ్ముల నరసింహులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ బ్యాచ్ ఔదార్యం

### యాక్సిడెంట్‌లో మరణించిన కానిస్టేబుల్ ఫ్యామిలీకి సహాయం



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 18(జనంసాక్షి):** తమ బ్యాచ్ కు చేసిన కానిస్టేబుల్ యాక్సిడెంట్ లో మరణించడంతో తమ బ్యాచ్ కు చెందిన కానిస్టేబుల్స్ తమ ఔదార్యాన్ని చాటుకున్నారు అందరూ కలిసి మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి రూ 4లక్షల ఆర్థిక సహాయం అందించారు. వివరాల్లోకి వెళ్తే 8డిసెంబర్2024న ఉదయం 4:30 గంటల ప్రాంతంలో గజ్వేల్ సమీపంలో సిద్దిపేట్ జిల్లా గాడిచర్ల గ్రామానికి చెందిన పూసల వెంకటేష్ 2007 బ్యాచ్ కు చెందిన కానిస్టేబుల్ యాక్సిడెంట్ లో చనిపోయారు. ఇతడు సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ లో విధులు నిర్వర్తిస్తున్నాడు. 2007వ బ్యాచ్ కు చెందిన మెదక్ ఉమ్మడి జిల్లా కానిస్టేబుల్ లతో పాటు పోలీస్ ట్రైనింగ్ కళ్యాణి డాం తిరుపతి కి చెందిన వారు అందరూ కలిసి వెంకటేష్ కుటుంబ సభ్యులను ఓదార్చడం తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు 2007వ బ్యాచ్ కానిస్టేబుల్ తరఫున రూ 4 లక్షల సహాయం అతని కుటుంబానికి అందించి తమ ఔనత్యాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో 2007 బ్యాచ్ కానిస్టేబుల్స్ నర్సింలు,సుధాకర్ రావు,కృష్ణ గౌడ్ మహిపాల్, రెడ్యా నాయక్,నాగరాజు యాదగిరి,మహేష్, వెంకటేష్,రమేష్, కృష్ణ, వినయ్, విజయ్ కుమార్, రమేష్ లు తదితరులు పాల్గొన్నారు.

## టెండర్ల ఆదాయం రూ. 2.46 కోట్లు



**పాపన్నపేట,డిసెంబర్ 18(జనంసాక్షి):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. ఈఓ కార్యాలయంలో బుధవారం సీల్డ్ టెండర్,కం బహిరంగ వేలం జరిగింది. కొబ్బరి కాయల కు రూ 1.కోటి 11లక్షల 20 వేలు కు డి.లింగోజి మెదక్ హక్కు పొంది ఉన్నారు. పూజ సామాగ్రి రూ. 17 లక్షలకు బి.నర్సింలు గౌడ్ నాగ్సన్ పల్లి గారు హక్కు పొంది ఉన్నారు. ఒడిబియ్యం రూ. 1 కోటి 09 లక్షల 50 వేలకు పి. జీవన్ రెడ్డి నాగ్సన్ పల్లి హక్కు పొంది ఉన్నారు. తలనీలాలు 8 లక్షల 30 వేలు కు దుర్గారావు ఖమ్మం హక్కు పొందారని ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ తెలిపారు. కాగా మొత్తం రూ. 2.46 కోట్ల ఆదాయం దేవస్థానానికి సమాకూరింది. ఇందులో భాగంగా దేవాదాయ శాఖ ప్రత్యేక అధికారి కె.సుధాకర్ రెడ్డి,దేవస్థాన సిబ్బంది సూర్యశ్రీనివాస్,ప్రతాప్,శ్యామ్,ఏడుపాయల ఔట్ పోస్ట్ పోలీస్ సిబ్బంది,టెండర్ దారులు
తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**పాపన్నపేట,డిసెంబర్ 18(జనంసాక్షి):** మతిస్థిమితం లేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఏడుపాయల ఆలయ సమీపంలోని మంజీరా నది ఒడ్డున బుధవారం చోటు చేసుకుంది. పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సంగారెడ్డి జిల్లా బిలాల్ పూర్ గ్రామానికి చెందిన బలుపాటి ఆనంద్ (33) కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. గత కొన్నిరోజులుగా మతిస్థిమితం కోల్పోయాడు. ఈనెల 15 న ఇంట్లో నుండి బయటకు వెళ్లి రాత్రి అయినా ఇంటికి తిరిగి రాలేదు. బుధవారం ఏడుపాయల ఆలయ సమీపంలోని మంజీరా నది ఒడ్డున చెట్టుకు ఓ వ్యక్తి ఉరి వేసుకొని ఉండటాన్ని అటుగా వెళ్లిన స్థానికులు గమనించారు. పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఆనవాళ్లను ఆధారంగా మృతి చెందింనది ఆనంద్ గా గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కుమారులున్నారు. మృతుడి సోదరుడు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో జరుగుతాయా ..?

- ఇంకా ఖరారు కానీ రిజర్వేషన్లు.
- అయోమయంలో ఆశావాహులు.
- మండల అధ్యక్షుడు జి శ్రీనివాసులు

**కృష్ణ, డిసెంబర్ 18, (జనంసాక్షి):** రాష్ట్రంలో స్థానిక సంస్థలైన సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పి టిసిలు, పదవి కాలం ముగిసి దాదాపు ఒక సంవత్సరం కాలం ఎఫ్ సి కావస్తున్న ఇప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక పోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడం లేదు. గ్రామాలలో పాలకులు లేక గ్రామాల అభివృద్ధి కుంటుపడుతుంది కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ గ్రామంలో సర్పంచులు లేక నిధులు రావడం లేదు, అదే విధంగా గ్రామానికి రావలసిన నిధులు సర్పంచ్ లేకుండా ఆరు నెలల లోపు అయితే మాత్రమే కేంద్ర ప్రభుత్వం నుండి గ్రామానికి నిధులు వస్తాయి అదేవిధంగా 6 నెలలు దాటిన తర్వాత ఎటువంటి నిధులు రావడానికి ఆస్కారం లేదు, కాబట్టి ఎటువంటి పట్టణ తెలం గాణ ప్రభుత్వం వెంటనే బీసీ రిజర్వేషన్లు పెంచి బీసీలకు అత్యధిక సంఖ్యలో సీట్లను కేటాయించి వెంటనే



స్థానిక సంస్థల ఎలక్షన్ నోటిఫికేషన్ విడుదల చేయాలి అలా కాకుండా అధికార పార్టీ నాయకులు వారికి నచ్చిన విధంగా రిజర్వేషన్లు మార్పు చేయాలని కాలయాపన చేస్తూ సమయాన్ని వృధా చేయొద్దని కోరుతున్నాము అలా వీలు కాని పక్షంలో వెంటనే పాత రిజర్వేషన్లు అమలు చేసి స్థానిక సంస్థల ఎలక్షన్ నోటిఫికేషన్‌లో విడుదల చేయాలని భారతీయ జనతా పార్టీ తరపున చేస్తున్నామని, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు జి శ్రీనివాసులు అన్నారు.

## విద్యను ప్రోత్సహించడం అభినందనీయం



- పాన్ గల్‌ఎంఈఓ శ్రీనివాసులు

**వనపర్తి, డిసెంబర్18, (జనంసాక్షి):** అన్ని దానాల కన్నా విద్యాదానం గొప్పదని, చింతకుంటకు చెందిన బాదగౌని శారదమ్మ కుమార్ గౌడ్ కుటుంబీకులు విద్యార్థుల అవసరాలను తీరుస్తుండడం అభినందనీయమని పాన్ గల్ మండల విద్యాధికారి బి.శ్రీనివాసులు గౌడ్ కొనియాడారు. చింతకుంట గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తమ సొంత ఖర్చులతో ఉచితంగా అల్పాహారాన్ని అందించే ప్రక్రియను బాదగౌని కుమార్ గౌడ్ సతీమణి శారదమ్మ కూతురు ప్రవళిక బుధవారం ప్రారంభించారు. ఈ సంవత్సరం సొంత ఖర్చుతో ఉచితంగా టిఫిన్లు ఏర్పాటు చేసిన మొదటి దాతలని ఎంఈఓ అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ గతంలో కూడా చింతకుంట గ్రామ పాఠశాలలో మాజీ సర్పంచు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడైన కుమార్ గౌడ్ ఆర్ఓ ప్లాంటును ఏర్పాటు చేసి విద్యార్థులకు శుద్ధి చేసిన తాగునీటిని అందించారని గుర్తు చేశారు. ప్రపంచాన్ని మార్చాలంటే శక్తిమంతమైన ఆయుధం చదువొక్కటేనని, ఆ విద్యను ప్రోత్సహిస్తూ కావలసిన సహాయాన్ని అందిస్తున్న బాదగౌని శారదమ్మ కుమార్ గౌడ్ లకు గ్రామస్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ సెక్యా నాయక్, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ కవిత, గ్రామ యువత పాల్గొన్నారు.

## కామన్ డైట్ మెనూని పక్కాగా అమలు చేయాలి



- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 18, (జనంసాక్షి):** కామన్ డైట్ మెనూని పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ పట్టణంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల మరియు జూనియర్ కాలేజ్( బాలికలు) బుధవారం పరిశీలించారు.పాఠశాలలో అందిస్తున్న వసతులు, విద్యార్థుల ఆహార మెనూ, వంట గది, స్టోర్ రూం, డైనింగ్ హాల్‌లను, విద్యార్థుల కోసం తయారు చేసిన భోజనంను పరిశీలించి, కామన్ డైట్ మెనూని పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల నుంచి భోజన నాణ్యతపై ఫీడ్‌బ్యాక్ తీసుకుని, వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా మెనూ పక్కాగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఇటీవల ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకటే కామన్ డైట్ అమలు చేస్తున్నదని, రోజువారి అందించే డైట్ వివరాలు ఫ్లెక్సీ ని పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం మరియు చదువు అత్యంత ప్రాధాన్యమైనవని తెలిపారు. పాఠశాల వసతులు, భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి వ్యత్యాసం రావొద్దని ఆదేశించారు. చేస్తామన్నారు ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఏదేని లోపం వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు వ్యక్తి గత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం సంబంధిత ప్రిన్సిపల్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మరణించిన కుటుంబానికి అండ మేఘన్న చేయూత

**శ్రీరంగాపూర్ డిసెంబర్ 18 (జనంసాక్షి) :** శ్రీరంగాపురం మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామంఅంబేద్కర్ కాలనీకి చెందిన బోరవెల్లి దేవన్న అనారోగ్యంతో నిన్న రాత్రి మరణించడం జరిగింది. ఇట్టి విషయం మండల నాయకులు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గారిదృష్టికి తీసుకుపోగా మరణించిన వారి కుటుంబానికి సానుభూతి ప్రకటించి దుఃఖంలో ఉన్న అట్టి కుటుంబాన్ని ఓదార్చి మేఘన్న చేయూతగాఆర్థిక సహాయం చేయవలసిందిగా కాంగ్రెస్ నాయకులను ఆదేశించడం జరిగింది. మృతుడి కుటుంబానికి శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలోమండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బోరవెల్లి భీమయ్య మరియు మాజీ డైరెక్టర్ మండగిరి రాజశేఖర్ యాదవ్ గార్లచేతుల మీదుగా మృతుడి పెద్ద కుమారుడు బోరవెల్లి కిష్టయ్య గారికి 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేసి



మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రభుత్వం తరుపున ఆకుటుంబాన్ని ఆదుకుంటామని మండల మరియు గ్రామ నాయకులు హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డిమండల ఎస్సీసెల్ ప్రెసిడెంట్ బోరవెల్లి భీమయ్య మాజీ డైరెక్టర్ మండగిరి రాజశేఖర్ యాదవ్నాగసానిపల్లి మాజీ ఉపసర్పంచ్ ఒడ్డే మార్ల కురుమన్న గారు, గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు గొల్లవాల పరుశరామ్ గారు, బాలబ్రహ్మం, బోయ బాబు, పెద్ద పరుశరామ్, గొల్ల నరసింహ, అర్జునయ్య తదితరులు పాల్గొని మృతదేహానికి నివాళు లర్పించడం జరిగింది.

## పంచాయితీ కార్మికులకు దుప్పట్ల పంపిణీ



**చిన్నశంకరంపేట, డిసెంబర్ 18, (జనంసాక్షి) :** చిన్న శంకరం పేట మండల కేంద్రంలోని పంచాయితీ కార్మికులకు బుధవారం మండల పరిధి చందంపేట గ్రామానికి చెందిన దాత ఎర్రమల్లి పద్మ నాగరాజు దంపతులు తన సొంత డబ్బులతో 15 మంది కార్మికులకు గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. దాత మాట్లాడుతూ, తాను సంపాదించిన దానిలో కొంతమేరకు పేదలకు సహాయం చేయాలని సంకల్పంతో పేదలకు దుప్పట్ల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. చలి తీవ్రత ఉండడంతో చలికాలంలో కార్మికులు ఉదయాన్నే లేచి పాసింజర్ పనులు చేపడుతున్నారని తన దృష్టికి తేగా వారికి దుప్పట్లు అందిస్తున్నట్లు తెలిపారు.

## విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

**కృష్ణ, డిసెంబర్ 18, (జనంసాక్షి):** మండలం తంగిడి గ్రామంలో వీరాంజనేయ స్వామి గుడి దగ్గర ప్రతిరోజు ఒక గంట బడి పిల్లలకు ధ్యానము, వచ్చిన సాహిత్యం, మంత్ర, పఠనం దీనికి కర్ణాటకకి చెందిన మల్దకల్ బసవరాజా గురువును ఈ బ్యాగులు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి అనెప్ప పూజారి, గ్రామస్తులు, పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**కల్వకుర్తి, డిసెంబర్ 18, (జనంసాక్షి) :** కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం నారాయణ పూర్ గ్రామానికి చెందిన బానవత్ కేశ్లి అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయారు. ఈవిషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్నికి 5000 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తారసింగ్, గ్రామ నాయక్ శ్రీను, హనుమంతు, లక్ష్మీపతి, తదితరులు ఉన్నారు.

## బీఆర్‌యస్ పార్టీ కార్యకర్తకు నివాళులు అర్పించిన సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**శ్రీరంగాపూర్ డిసెంబర్ 18 (జనంసాక్షి) :** శ్రీ రంగపురం మండలనికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త కీ.శే"బొడ్రాతి ధర్మరాజు నాయుడు అకస్మాత్తుగా మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటామని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కుటుంబానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల్ సింగిల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు మండల పార్టీ ప్రెసిడెంట్ వెంకటస్వామి, పృథ్వీరాజ్, సుదర్శన్ రెడ్డి, మాజీ రైతుబంధు అధ్యక్షుడు గౌడ నాయక్, మాజీ సర్పంచ్ సత్యం యాదవ్, చందాపూర్ కురుమూర్తి, మాజీ ఎంపీటీసీ జలీల్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన కొత్త ఉద్యోగులు



**పెబ్బేరు, డిసెంబర్18, (జనంసాక్షి) :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ ఫోర్త్ ఉద్యోగాల్లో భాగంగా పెబ్బేర్ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఐదు మంది ఉద్యోగులు కొత్తగా చేరారు. వార్డ్ ఆఫీసర్లుగా జి. విష్ణు, ధర్మ తేజ, ఇద్దరు జూని యర్ అసిస్టెంట్లు ప్రశాంత్, మిథున్ ఏ మహేష్ విధుల్లో చేరారు. పెబ్బేర్ మున్సిపల్ పరిధిలో 12 వార్డులకు గాను ఇప్పటికే పూర్తి స్థాయిలో వార్డు ఆఫీసర్లు చేరినట్లు అయింది. దీంతోపాటు జూని యర్ అసిస్టెంట్లు ఇద్దరు కొత్తగా రావడంతో పని భారం కొంత తగ్గిం దని సిబ్బంది తెలిపారు. దీంతో పాటు మరో ముగ్గురు కొత్తగా విధు లు చేపట్టనున్నట్లు సిబ్బంది తెలిపారు. ఉద్యోగాల కోసం ఎంతో కష్టపడ్డామని, ఇకముందు గుర్తింపు కోసం బాధ్యతలను చేపడ తామని కొత్త ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

## కుట్టు మిషన్ ధ్రువ పత్రాలు పంపిణీ



**పెబ్బేరు డిసెంబర్ 18 (జనంసాక్షి):** పెబ్బేరు మున్సిపాలిటీలో కుట్టు శిక్షణ పొందిన మహిళలకు బుధవారం ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ డైరెక్టర్ సాయి లక్ష్మీ కుట్టు శిక్షణ పొందిన వారు సొంతంగా కుట్టు కేంద్రాలు ఏర్పాటు చేసుకుని స్వయంగా ఆర్థికాభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విహారి కృష్ణ, శ్రీరామ్ కిషోర్, ఇన్స్ట్రక్టర్ దేవేంద్రమ్మ, శిక్షణ పొందిన మహిళలు జ్యోతి, జి.కరుణశ్రీ, సరోజ, శారద, సువర్ణ, పుష్పలత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మప్ప స్వామి దర్శించుకున్న గొంగళ్ల రంజిత్ కుమార్



**మల్దకల్ డిసెంబర్ 18, (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని వెలిసిన శ్రీ స్వయంభూ లక్ష్మి వేంకటేశ్వరస్వామిని బుధవారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ దర్శించుకున్నారు. ఆలయ వ్యవస్థాపక వంశీయులు పట్వారి ప్రహ్లాద రావు, రంజిత్ కుమార్ కు శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ధి గాంచిన మల్దకల్ జాతర ఈప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి తమ మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీ అని వెంకటేశ్వర స్వామి దయతో ఈప్రాంత ప్రజలు మంచి పంటలు పండించి ఆయురారో గ్యాలతో సుఖసంపదలతో ఉండాలని ఆభగవంతుణ్ణి కోరుకు న్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్, మల్దకల్ మండల అధ్యక్షుడు బి విష్ణు, గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు, మల్దకల్ మండల నాయకులు గోపాల్, ఉప్పరి కృష్ణ, అనిమేష్, ముద్దల నరసింహులు, చిన్న రాముడు, సర్వేష్, నంజముల్లా, మీసాల కిష్టన్న, లక్ష్మన్న,గొర్ల తిమ్మప్ప, ఆశన్న, భూపతి, రమేష్, సర్వేశ్, నరసింహులు, తిరుపతన్న, లక్ష్మన్న, కేపీ రామకృష్ణ, బీచుపల్లి, బలిజ రాజు, మండల కమిటీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చలి ప్రభావంతో.."తగ్గిన భక్తుల తాకిడి"..!

**నిర్మానుషంగా.."సిద్ధి వినాయక క్షేత్రం"..!**

**న్యాల్ కల్, డిసెంబర్ 18, (జనంసాక్షి) :** ఉమ్మడి రాష్ట్రంలోనే రెండవ కాణిపాక క్షేత్రంగా విరాజిల్లు తున్న సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, రేజింతల్ గ్రామ శివారులోని స్వయంభూ శ్రీ సిద్ధి వినాయక క్షేత్రం బుధవారం భక్తుల రాక భారీగా తగ్గడంతో నిర్మానుషంగా మారింది. ప్రతి నెల పౌర్ణమి తర్వాత నాలుగవ రోజున స్వయంభు శ్రీ సిద్ధి వినాయకున్ని సంకట చతుర్థిగా, ప్రత్యేకంగా మంగళవారంనా వచ్చే పర్వదినాన్ని అంగరక చతు ర్థిగా భక్తులు దర్శించుకుంటారు. పర్వదినాల రోజున తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతా లకు చెందిన భక్తులు అధికంగా తరలివచ్చి దర్శించుకుంటారు. గత మూడు రోజులుగా సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్, న్యాల్ కల్



మండలాల్లో ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి పడిపోవడంతో తీవ్రమైన చలితో స్థానిక ప్రజానికం అల్లాడిపోతున్నారు. బుధవారం తెల్లవారు జాము నుండి మధ్యాహ్నం వరకు చలి అధికంగా ఉండ డంతో.."సంకట చతుర్థి పర్వదినం" రోజున వేలాది భక్తులతో కిటకిట లాడే క్షేత్రం భక్తుల రాక అధికంగా తగ్గడంతో నిర్మానుషంగా మారింది. తెల్లవారు జాము నుండి మధ్యాహ్నం వరకు భక్తుల రాక అధికంగా తగ్గింది. శ్రీ సిద్ధి వినాయకుని దర్శించుకునేందుకు భక్తులు మధ్యాహ్నం నుండి అధికంగా తరలివచ్చి దర్శించుకున్నారు. భక్తుల కోసం ప్రత్యేకంగా ఉచిత, శీఘ్ర, ప్రత్యేక దర్శనా లను ఏర్పాటు చేశారు. ఆలయ వేద పండితులు గణనాథున్ని నయనానందకరంగా ముస్తాబు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు మహాప్రసదాన్ని అందజేశారు.

## బొడ్రాతి ధర్మరాజు నాయుడుకు నివాళి



**శ్రీరంగాపూర్ డిసెంబర్ 18 (జనంసాక్షి) :** శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి చెందిన బొడ్రావతి ధర్మరాజు నాయుడు నిన్న నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించారు.ఇట్టి విషయం తెలుసుకున్న వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్ శ్రీరంగాపూర్ మండల్ మాజీ జెడ్పిటిసి సభ్యులు కాంగ్రెస్ నాయకులు బుధవారం రోజునఉదయం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి. ఇంత చిన్న వయసులో ఇలా అకాల మరణం చెందడం చాలా బాధాకరమని కుటుంబ సభ్యుల వారిని ఓదారుస్తూ వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగిందిబి. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ శ్రీరంగాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## టెండర్ల ఆదాయం రూ. 2.46 కోట్లు



**పాపన్నపేట,డిసెంబర్ 18(జనంసాక్షి):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.ఈఓ కార్యాలయంలో బుధవారం సీల్డ్ టెండర్, కం బహిరంగ వేలం జరిగింది.కొబ్బరి కాయల కు రూ 1.కోటి 11లక్షల 20 వేలు కు డి.లింగోజి మెదక్ హక్కు పొంది ఉన్నారు.పూజ సామాగ్రి రూ.17 లక్షలకు బి.నర్సింలు గౌడ్ నాగ్సన్ పల్లి గారు హక్కు పొంది ఉన్నారు.ఒడిబియ్యం రూ.1 కోటి 09 లక్షల 50 వేలకు పి. జీవన్ రెడ్డి నాగ్సన్ పల్లి హక్కు పొంది ఉన్నారు.తలనీలాలు 8 లక్షల 30 వేలు కు దుర్గారావు ఖమ్మం హక్కు పొందారని ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ తెలిపారు. కాగా మొత్తం రూ. 2.46 కోట్ల ఆదాయం దేవస్థానానికి సమకూరింది. ఇందులో భాగంగా దేవాదాయ శాఖ ప్రత్యేక అధికారి కె.సుధాకర్ రెడ్డి, దేవస్థాన సిబ్బంది సూర్యశ్రీనివాస్, ప్రతాప్, శ్యామ్, ఏడుపాయల ఔట్ పోస్ట్ పోలీస్ సిబ్బంది, టెండర్ దారులు పాల్గొన్నారు.

## రోడ్ల నిర్మాణం కొరకు పంచాయతీ రాజ్ శాఖ మంత్రికి ఎమ్మెల్యే వినతి

**మాగనూర్, డిసెంబర్ 18, (జనంసాక్షి) :** మగనూర్, మండలాల్లోని పలు గ్రామాలకు నూత నంగా బిటి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రికి బుధవారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కలిసి కోరారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంద్ గౌడ్ తెలిపారు. నియోజక వర్గములోనీ మక్తల్ మాగనూరు మండలాల పరిధిలోని పలు గ్రామాలకు రోడ్డు వ్యవస్థ లేక గ్రామ ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారనీ పేర్కొన్నారు. గత ప్రభుత్వం దశాబ్ద కాలం పాటు గ్రామీణ రోడ్ల వ్యవస్థను పట్టిం చుకో కుండా గ్రామాలను నిర్వీ ర్యం చేయడం జరిగింద న్నారు. ఇప్పటికీ రోడ్డు వ్యవస్థ లేక గ్రామంలోని ప్రజలు ఎన్నో ఇబ్బం దులు గురవుతు న్నారు, ఆయా మండలాల్లోని రోడ్లు లేని గ్రామాలకు రోడ్లను




వేయించాలని ఆలోచనతో ఎమ్మెల్యే శాఖ మాత్యులు సీతక్కను కలుసుకొని కొత్త బిటి రోడ్ల నిర్మాణం కొరకు 50 కోట్లతో నిధులు కేటాయించాలని అసెంబ్లీ సమావేశాల పంచా యతీరాజ్ శాఖ మాత్యులుని కోరడం జరిగిందనీ తెలిపారు. ఎమ్మెల్యే వినతి కి స్పందించిన మంత్రి నిధులు మంజూరు చేస్తానని భరోసా ఇచ్చారనీ తెలిపారు.

# మైపాల్ రెడ్డి దంపతులు వందేళ్లు చల్లగా ఉండాలి

- **పెళ్లిరోజు సందర్భంగా దీవించిన మైనంపల్లి**

**తూప్రాన్, డిసెంబర్ 18, (జనంసాక్షి):** రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ దంపతులు వందేళ్లు చల్లగా ఉండాలని కోరుకుంటున్నాన నీ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు పెళ్లిరోజు సందర్భంగా మహిపాల్ రెడ్డి భార్య కవిత లతో కలిసి మైనంపల్లి హనుమంతరావు ఆశీస్సులు తీసుకున్నారు ఈ సందర్భంగా దంపతులను శాలువతో సన్మానించి ఆశీర్వదించారు అనంతరం మహిపాల్ రెడ్డి తూప్రాన్ లోని సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు అనంతరం దేవాలయ పూజారి దంపతులను సన్మానించి సాయిబాబా ఆశీస్సులను అందజేశారు అనంతరం సాయిబాబా దేవాలయంలో నిత్య అన్నదానం లో భాగంగా అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సాయిబాబా దేవాలయ ట్రస్ట్ సభ్యులు కాంగ్రెస్ నాయకులు పోతురాజు ధనరాజ్ మనోహరాబాద్ మండలం ఉప సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు ధర్మేందర్ నాయకులు రఘుపతి



రత్నాపూర్ మాజీ సర్పంచ్ వెంకట రామ్ రెడ్డి బబ్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సదస్సుకు భారీగా తరలి రండి



• తుమ్మలపల్లి పృథ్వీరాజ్

**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 17, (జనంసాక్షి):** మంజీరా రైతు సమాఖ్య ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న రైతు సదస్సు రైతులకు ఏర్పాటు చేస్తున్న సన్మాన కార్యక్రమా నికి రైతులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని తెలం గాణ మంజీరా రైతు సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల పల్లి పృథ్వీరాజ్ పిలుపునిచ్చారు. ఆయన మాట్లా డుతూ.. మాజీ ప్రధాని చరణ్ సింగ్ పుట్టిన రోజు సందర్భంగా రైతు దినో త్సవ కార్యక్రమం నిర్వహి స్తున్నమన్నారు. బుధవారం మునిపల్లి మండలం లోని తాటిపల్లి, పెద్దలోడి, పెద్ద చల్మెడ, అంతా రం, బుదేరా, ములపల్లి, పోల్కంపల్లి, గొర్రె గట్టు గ్రామంలో సందర్శించి రైతు సదస్సులు ఆహ్వానం పలకడం జరిగిందన్నారు. జిల్లాలోని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బాల్ రెడ్డి, వెంకట్రావు, ఉత్తం రెడ్డి, విట్టల్ రెడ్డి, జ్ఞానోబా, రాజు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఆడి నిరసన తెలిపిన ఉద్యోగులు



**చిన్న శంకరంపేట్ డిసెంబర్ 18 (జనంసాక్షి) :** రెగ్యులర్ వైజ్ చేయాలని లేదా మినిమం స్కేల్ ఇవ్వాలని మెదక్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో సమ్మె చేస్తున్న సర్వ శిక్ష ఉద్యోగులు బతుకమ్మ ఆడి బుధవారం నిరసన తెలిపారు. సర్వ శిక్ష ఉద్యోగులు సమ్మెలో భాగంగా బుధవారం 9వ రోజు బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మీదకు రెగ్యులర్ చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ఎస్సి జేఏసీ అధ్యక్షుడు ఆకులరాజు, మహమ్మద్ పాషా, రమేష్, ప్రతాప్, సందీప్, నవీన్, సత్యనారాయణ, స్వాతి, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కప్, జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించిన వాకిటి ఆంజనేయులు

**కృష్ణ, డిసెంబర్ 18, (జనంసాక్షి) :** పల్లె నుంచి ప్రపంచ స్థాయికి చేర్చాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీ.ఎం. కప్ క్రీడ పోటీలలో భాగంగా కృష్ణ మండలం గుడేబల్లూరు గ్రామానికి చెందిన వాకిటి ఆంజనేయులు స్విమ్మింగ్ 200 మీటర్లు ఫ్రీ స్టైల్" విభాగంలో నారాయణపేట జిల్లా స్థాయిలో మొదటి స్థానం పొందారు. ఆవిద్యార్థిని ఉపాద్యాయులు, గ్రామస్తులు అభినందించారు.



# ఉత్సాహంగా సి ఏం కప్ పోటీలు



**మెదక్ జిల్లా బ్యూరో డిసెంబర్ 18(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న సి ఏం కప్ 2024 జిల్లా స్థాయి పోటీలలో రెండవ రోజు బుధవారం పురుషుల మరియు మహిళల విభాగంలో ఖో - ఖో పోటీలు నిర్వహించారు. రెండవ రోజు పోటీల ముగింపు సమావేశానికి జిల్లా అడిషనల్ ఎస్ పి మహేందర్ ముఖ్య అతిథిగా విచ్చేసి బహుమతి ప్రదానం చేశారు.జిల్లా యువజన మరియు క్రీడల అధికారి నాగరాజు మాట్లాడుతూ సి ఏం కప్ 2024 జిల్లా స్థాయి క్రీడలలో మూడవ రోజు పోటీలలో భాగంగా పురుషుల విభాగం లో 19 జట్లు,మహిళల విభాగం లో 16 జట్లు పాల్గొన్నాయని తెలిపారు. పురుషుల విభాగంలో శివంపేట జట్టు, మహిళల విభాగం లో నర్సాపూర్ రూరల్ జట్టు విజయం సాధించింది. ముఖ్య ఎస్పి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయిలో నైపుణ్యం ఉన్న క్రీడాకారులను వెలికితీసే ఉద్దేశ్యం తో ఈ క్రీడలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తుందని, క్రీడలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులలో జాతీయ సమైక్యత, స్నేహ భావం పెంపొందుతాయని అన్నారు. ఈ కార్యక్రమం లో పీడిలు శ్రీనివాస రావు, మాధవ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వివిధ మండలాల నుండి విచ్చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సీఎం కప్ సైక్లింగ్ పోటీలకు ఎంపికలు



**మక్తల్, డిసెంబర్ 18, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ, రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా స్థాయి సీఎం కప్ సైక్లింగ్ పోటీలను ఈ నెల 20వ తేదీన మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్లో నిర్వహించనున్నట్లు. డివైస్ ఓ వెంకటేష్ శెట్టి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 16 సంవత్సరాల లోపు బాల బాలికలకు సబ్ జూనియర్స్, 18 సంవత్సరాలలోపు బాల బాలిక లకు జూనియర్స్, 18 సంవత్సరాలు పైబడిన మహిళలకు, పురుషులకు సీని యర్స్ కు రోడ్ స్పీడ్ సైకలింగ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నారాయ ణపేట జిల్లాలోని సీఎం కప్ సైక్లింగ్ పోటీలకు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మాత్రమే పోటీలకు అర్హులని, పోటీలలో పాల్గొను సైకిలింగ్ రైడర్స్ స్వంత సైకిల్ తో, హెల్మెట్, షూస్ ధరించి పాల్గొనాలని తెలిపారు. ఈ సైకిల్ పోటీలలో గెలుపొందిన విజేతలను ఈనెల 27 నుండి 29 వరకు రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో జరుగు సీఎం కప్ సైకలింగ్ పోటీలకు పంపుతామని అన్నారు. బాలికలకు 5 కిలోమీటర్లు, బాలురకు 10 కిలోమీటర్లు సైక్లింగ్ పోటీలు నిర్వహిస్తామని జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీలు సాయినాథ్, విష్ణువర్ధన్, ఈశ్వర్, నరేష్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

## దాతల సహకారంతో గ్రామాల అభివృద్ధి సాధ్యం



**తూప్రాన్ డిసెంబర్ 18 (జనంసాక్షి) :** ఘనపూర్ గ్రామ అభివృద్ధికి దాత ముందుకు వచ్చి ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి తెలిపారు మండలంలోని ఘనపూర్ గ్రామంలో జ్ఞాపకార్థం వారి కుమారుడు వెంకటేష్ ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభోత్సవం చేశారు రామల అభివృద్ధికి గ్రామ సమస్యలను తెలుసుకొని ఆర్థిక స్తోమత గల దాతలు ముందుకు రావాలని వారి పేరు చిరస్థాయిగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డి వెంకటేష్ రఘుపతి బబ్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్ రావు పై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం



**సిద్దిపేట బ్యూరో 18 (జనంసాక్షి):** అసెంబ్లీ లో మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు పట్ల అనుచిత వ్యాఖ్యలను చేసిన కోమటి రెడ్డీ వెంకట్ రెడ్డి వ్యాఖ్యలను నారాయణరావు పేట మండల బిఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండించారు ప్రజా సమస్యల కోరుకు పోరాడుతున్నా ప్రజా నాయకుడు హరీష్ రావు మీద చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తూ మరొకసారి మాట్లాడితే రాబోయే రోజుల్లో తీవ్రపరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యకరములో మండల పార్టీ అధ్యక్షుడు కోనయ్యగారి ఎల్లయ్య సీనియర్ నాయకులు కంబాల ఏల్లారెడ్డి గారు శాతారాజుపల్లి ఆంజనేయులు కోనయ్యగారి సంతోష్ కుమార్ గారు రోమాలా శంకర్ గారు పూసల కిషన్ గారు బొంగరం రగుపతి రెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలు తనఖీ



**కంగ్టి డిసెంబర్ 18 (జనంసాక్షి) :** మండల కేంద్రమైన కంగ్టిలో సుభాష్ చంద్రభోస్ కూడలి వద్ద బుధవారం నాడు స్థానిక ఎస్ఐ విజయ్ కుమార్, సిబ్బందితో కలసి వాహనాలను ముమ్మరంగా తనఖీ చేసారు. వాహనాల నెంబర్ ప్లేట్ ఆర్.సి లైసెన్స్ హెల్మెట్ లేని వాహనాలకు రక్షక భట నిలయాన్ని తరలించారు. చోదకులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు సీజ్ చేస్తామని మైనర్ చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని, ఇచ్చిన తల్లి దండ్రులు లపై కేసు నమోదు చేస్తామన్నారు. ఎస్ఐ విజయ్ కుమార్ తో పాటు ట్రైనింగ్ ఎస్ఐ లక్ష్మి కాంత్ రెడ్డి, శ్రవణకుమార్ రెడ్డి, పండరి, కనకరాజు, పోలీస్ సిబ్బందిలు ఉన్నారు.

## ఎన్టీఆర్ ఘాట్‌ను తొలగించాలని మాట్లాడడం సిగ్గుచేటు

- తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి ఒగ్గురాజు



చేర్యాల, డిసెంబర్ 18, (జనంసాక్షి) : ఎన్టీఆర్ ఘాట్ ను తొలగిం చాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడ డం సిగ్గుచేటని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి ఒగ్గురాజు అన్నారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అభి వృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పేద వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ బడుగు బలహీనమైన వర్గాల వారిని రాజకీయ చైతన్యవంతులుగా తీర్చిదిద్దిన టువంటి గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని, రూపాయికి కిలో బియ్యం మొట్టమొదటిగా ఇవ్వడమే కాకుండా పక్కా ఇల్లు నిర్మించి ఇచ్చిన చరిత్ర ఎంతో ఘనసీయమైనదని, వారి సంక్షేమాన్ని మరచిపోయి మతిస్థిమితం లేకుండా ఒక నాయకుడు మాట్లాడడం చాలా సిగ్గు చేటని విమర్శించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తక్షణమే బేషరతుగా క్షమాపణ చెప్పి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ద్విచక్ర వాహనం అదుపు తప్పి మహిళ మృతి



మెదక్‌జిల్లా బ్యూరో, డిసెంబర్ 18, (జనంసాక్షి): ద్విచక్ర వాహనం అదుపు తప్పి బోల్తాపడిన ఘటనలో ఒక మహిళ మృతి చెందిన ఘటన మెదక్ జిల్లాలోని కొల్చారం మండలంలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై మహమ్మద్ గౌస్ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుండి మెదక్ వైపు వెళుతున్న ద్విచక్ర వాహనం లోతువాగు సమీపంలో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో మహిళ అక్కడికక్కడే మృతి చెందగా, మరో వ్యక్తికి గాయాలయ్యాయి. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలు ఎల్లారెడ్డి మండలం రేపల్లె వాడకు చెందిన పిట్ల స్వప్నగా గుర్తించారు. గాయపడిన మరో వ్యక్తి రాసపల్లి శ్రీనివాస్‌గా గుర్తించారు.

## అసంక్రమిక వ్యాధుల నిర్మూలన కార్యక్రమాల పరిశీలన



వనపర్తి, డిసెంబర్18, (జనంసాక్షి): చెన్నైకు చెందిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ సెంటర్ అధికారులు డాక్టర్ మోగన్, డాక్టర్ మాలతి బుధవారం వనపర్తి జిల్లాలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లను సందర్శించి అసంక్రమిక వ్యాధుల కార్యక్రమ నిర్వహణ గురించి పరిశీలించారు. పానగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అన్నారం సబ్ సెంటర్‌ను, పెబ్బేరు ఆరోగ్య కేంద్రాలను సందర్శించి అన్ని రికార్డులను, రిజిస్టర్లను, హైపర్ టెన్షన్ మరియు డయాబెటిస్ కేసుల స్క్రీనింగ్, ఫాలోఅప్, పురోగతిని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్‌సిడీ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రామచంద్రరావు, స్టేట్ ఎన్‌సిడి కోఆర్డినేటర్ తోట శ్రీధర్, డబ్ల్యు.హెచ్.ఓ. సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ రమేష్, జిల్లా ఎన్.సి.డి. కోఆర్డినేటర్ శ్రీనివాస్ కొండ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి చంద్రశేఖర్, (సిహెచ్ఓ) కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బి.రామయ్య, డాక్టర్ మైత్రీ, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ శశాంక్, ఎం.ఎల్. హెచ్.పి.లు, హెల్త్ సూపర్వైజర్ సుమన, శాంతమ్మ, సూపర్వైజర్ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలి

- కొత్తకోట మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులుగా చందు గౌడ్, యూత్ అధ్యక్షునిగా రాఘవేందర్ రెడ్డిల ఎన్నిక
- దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



మహబూబ్ నగర్ బ్యూరో (జనంసాక్షి) : దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడుగా చెందు గౌడ్, మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడుగా రాఘవేందర్ రెడ్డిలు ఎన్నికయ్యారు. బుధవారం దేవరకద్దిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగింది. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులను మాజీ ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులు దక్కుతాయని, పదవులు దక్కిన వారు పార్టీ కోసం పని చేయాలని, ప్రభుత్వ ప్రజా వ్యతి రేక విధానాలను ప్రజలకు వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కిష్టన్న మాజీ సర్పంచ్ శివరాజ్, పార్టీ సీనియర్ నాయకులు కిరణ్ కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ దశరథ్ రెడ్డి, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాత్రికేయులను సత్కరించిన ఆలయ సిబ్బంది



- బ్రహ్మోత్సవాల సందర్భంగా సేవలకు గుర్తింపు.

మక్తల్, డిసెంబర్ 18, (జనంసాక్షి) : మక్తల్ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగియడంతోపాటు జాతర ఉత్సవాల్లో తమ వంతు పాత్ర పోషించిన సందర్భంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్న లిస్టులను శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రాణేశాచారి, అరవిందాచారి, సిబ్బంది శ్రీనివాస్, జర్నలిస్టులు మామిళ్ల పృథ్వీరాజ్, లక్ష్మారెడ్డి, ఆంబాదాస్, రవి కుమార్, తిరుపతి వెంకటేష్, ప్రదీప్ కుమార్, గోవింద్, కార్తీక్, క్షీరానంద్ (సిద్దూ), హరి క్రిష్ణ, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## నేరడుగాం పాఠశాలలో మధ్యాహ్నం భోజనాని తనిఖీ చేసిన ఎంపిడిఓ రహ్మతుద్దీన్

మాగనూర్ డిసెంబర్ 18 (జనంసాక్షి): మండలం లోని నెరడుగాం పాఠశాలలో బుధవారం ఎంపీడీవో రహ్మతుద్దీన్ మధ్యాహ్న భోజ నాన్ని తనిఖీ చేశారు.అలాగే మాగనూరు కేజిబివి పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. విద్యార్థులకు మంచి భోజనం అందించాలని అందులో ఎలాంటి పొరపాట్లు జరిగిన సహించేది లేదనీ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు రామ్మోహన్ కెజిబివి సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రతిఒక్కరిలో దైవ చింతనను పెంపొందించాలి : రాజ్ కుమార్ రెడ్డి

- దామరగిద్ద గ్రామంలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



నారాయణపేట జిల్లా బ్యూరో, (జనంసాక్షి) : ప్రతిఒక్కరూ దైవచింతనను అలవర్చుకోవాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ కే.రాజ్ కుమార్ రెడ్డి సూచించారు. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో అఖిల భారత దీక్షా ప్రచార సమితి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ అయ్యప్పస్వామి 21వ మహా పడిపూజ కార్యక్రమం భక్తుల జయజయ ధ్వానాల మధ్య బుధవారం కన్నుల పండుగ జరి గింది. అయ్యప్పస్వామి మహా పడిపూజా కార్యక్ర మానికి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి హాజరై స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వాములు రాజ్ కుమార్ రెడ్డిని పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లా డుతూ ప్రతిఒక్కరిలో ఆధ్యాత్మికను పెరిగేలా చూడా లని కోరారు. అనంతరం వందలాది మంది భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమా న్ని ఏర్పాటు చేశారు. అయ్యప్ప పడిపూజ అనం తరం జరిగిన మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమానికి రాజ్ కుమార్ రెడ్డి రూ.21 వేల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు, పూజారులు, ఫౌండేషన్ సభ్యులు ఫౌండేషన్ సభ్యులు తిప్పన్న, బాలాజీ, గోపాల్, సుదర్శన్ రెడ్డి, వెంకటేష్, శివరాజ్, శ్రీనివాస్, నర్సింహ, సంతోష్, మధుసూదన్ రెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షులుగా లక్ష్మీకాంత్

పెబ్బేరు డిసెంబర్ 18 (జనంసాక్షి) : తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ వనపర్తి జిల్లా అధ్యక్షులుగా పెబ్బేర్ నాయ బ్ తహసీల్దార్ లక్ష్మీకాంత్ గిర్దావర్ రాఘ వేంద్రరావు ఉపాధ్యక్షులుగా నియా మకం



అయ్యారు. ఈనెల 13న జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తహసీల్దార్ లక్ష్మీ ఆధ్వర్యంలో బుధవారం చిరు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది మదన్, సురేష్, శ్రీనివాసులు, పరమేష్ గ్రామ రెవెన్యూ సహాయకులు రమేష్, ఓంకార్ పాల్గొన్నారు

## వర్కూర్ లో ఇందిరమ్మ ఇళ్ళ సర్వే

మాగనూర్ డిసెంబర్ 18 (జనంసాక్షి) : మాగనూర్ మండలం వర్కూర్ గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ళ సర్వే నిర్వహిం చారు. పంచాయతీ కార్యదర్శి నరసింహారెడ్డి చేస్తున్న ఇందిరమ్మ మొబైల్ యాప్ సర్వేను ఎంపీడీవో రహ్మతుద్దీన్ పరిశీలించారు.



ఈ సందర్భంగా సర్వేలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా సర్వే నిర్వహించాలని సూచించారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**గండేడ్, డిసెంబర్ 18, (జనంసాక్షి) :** మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశించారు. బుధవారం గండీడ్ మండల కేంద్రంలోని పాఠశాలను ఆమె సందర్శించి విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కిచెన్, స్టోర్ రూమ్లను ఆమె పరిశీలించారు. మధ్యాహ్న భోజనంలో ఆకుకూరలు ఎందుకు పెట్టడం లేదని ఆమె ప్రశ్నించారు. మెనూ పాటించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. భోజనం కమిటీ రోజువారీగా కాకుండా వారానికి ఇద్దరు చొప్పున మధ్యాహ్నం భోజనం బాధ్యత తీసుకోవాలని ఇన్చార్జి విద్యాధికారికి సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్నం భోజనం చేశారు. అనంతరం గండేడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాత్రి సమయంలో



ఆస్పత్రిలో సిబ్బంది ఉంటున్నారా, లేద అని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు వైద్య సిబ్బంది సేవాభావంతో వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మండల పరిషత్ తాసిల్దార్ కార్యాలయంలో ప్రహరీ గోడ నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ప్రహరీ గోడను నిలిపివేయాలని ఎంపీడీవో ను ఆదేశించారు. ప్రహరీ గోడ పట్ల రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని కలెక్టర్ అధికారుల ఆదేశించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

• బిబిజెపి సీనియర్ నాయకులు జయనంద్ రెడ్డి..



**మాగనూర్ డిసెంబర్ 18 (జనంసాక్షి) :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని అందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలనీ మండల బిజెపి సీనియర్ నాయకులు, జయానంద్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పార్టీ సంస్థాగతంగా బలంగా ఉండాలని రాబోవు ఎన్నికల దృష్టిలో ఉంచుకొని ఈరోజు మాగనూరు మండలంలోని మందిపల్లి, అడవి సత్యారామ్ ఓబులాపూర్, ఉజ్జల్లి, నెరడ్గం దొడ్డి బూత్ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిల ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు నారాయణ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బిజెపి జెండా ఎగుర వేసేలా బూత్ కమిటీలు పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు విద్యాసాగర్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కనకరాజ్, ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్, ఓబిసి మోర్చా జిల్లా నాయకులు మల్లేష్, మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరసిద్ధి వినాయక కాటన్ మిల్లు సిసిఐ ఆధ్వర్యంలో యధావిధిగా పత్తి కొనుగోలు

• రైతు సోదరులు గమనించి సహకరించగలరు

**మానవపాడు, డిసెంబర్ 18, (జనంసాక్షి) :** అలంపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అలంపూర్ ఎక్స్ రోడ్ పరిధిలోని శ్రీ వరసిద్ధి వినాయక కాటన్ మిల్ యందు సిసిఐ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న కొనుగోళ్ల యందు.. శుక్రవారం తేదీ 20-12-2024 రోజు సీసీఐ తరపున కొనుగోలు నిలిపివేయడం జరిగింది అని బుధవారం తెలిపారు. ఎందుకనగా మిల్లు యందు అధికంగా పత్తి నిలువ ఉన్నందున ఖాళీ స్థలము లేనందున ఒకరోజు ముందుగా హాల్ట్ అవసరమై ఉన్నదని సీసీఐ ఆఫీసర్ రాహుల్ తెలియపరిచినారు అని తెలిపారు. కావున రైతు సోదరులు అందరూ గమనించి శుక్రవారం రోజు పత్తి కొనుగోలు ఉండదు కావున అందరూ రైతు సోదరులు రాకూడదని మనవి చేయనైనది.. అదే విధంగా శనివారం,



ఆదివారం సీసీఐ వారికి జనరల్ సెలవులు ఉంటాయి కాబట్టి తర్వాత సోమవారం రోజు నుండి యధావిధిగా కొనుగోలు జరుగుతా యని రైతు సోదరులకు విజ్ఞప్తి చేయడం జరిగిందని మార్కెట్ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ కొమ్ము పచ్చర్ల కుమార్ ఆదేశానుసారం ఇట్టి విషయాన్ని తెలియపరిచారు.

## ఇళ్ల వివరాలను మొబైల్ యాప్‌లో పకడ్బందింగా నమోదు చేయాలి



• చారకొండ ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్

**చారకొండ, డిసెంబరు 18 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక కోసం చేపట్టిన మొబైల్ యాప్‌లో వారి వివరాలను తప్పులు లేకుండా పకడ్బందిగా నమోదు చేయాలని ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ అన్నారు. బుధవారం మండలంలోని ఆయా గ్రామాల్లో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఆయన పరిశీలించారు. చంద్రాయన్ పల్లిలో ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా ఇళ్ల సర్వేను చేపట్టటడం జరుగుతందని పంచాయతీ కార్యదర్శి శ్రీపణి అన్నారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్లకోసం 406 దరఖాస్తులు వచ్చాయని ఇప్పటికి 100 ఇళ్ల సర్వే చేపట్టడం జరిగిందని ఆమె అన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బాదగోని సాంబయ్యగౌడ్, మాజీ ఉపసర్పంచ్ సొప్పరి పర్వతాలు, నాయకులు శంకర్, బాలస్వామి, గెల్వయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బూత్ కమిటీ నియామకం

**మిడ్జిల్, డిసెంబర్ 18, (జనంసాక్షి) :** మిడ్జిల్ మండలంలోని పెద్ద గుండ్ల తండా గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం బిజెపి గిరిజన మోర్చా మహబూబ్నగర్ జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ నూతన భూత్ కమిటీల అధ్యక్షులను, కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బూత్ కమిటీ అధ్యక్షుడిగా రావూల్ నాయక్, సభ్యులుగా హనుమంతు, శ్రీను, లక్పతి, తిరుపతి, విష్ణు నాయక్, సురేష్, ఎన్నుకున్నారు. బూత్ కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. రాజేశ్వర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి



**మల్దకల్ డిసెంబర్ 18 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో గత వారం రోజుల క్రితం ఆర్టీసీ బస్సు యాక్సిడెంట్ లో ప్రమాదానికి గురై కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించారు. బుధవారం సంతాపసభలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మహిళా నాయకురాలు మేరమ్మ మాట్లాడుతూ ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్లో బిల్ కలెక్టర్గా పనిచేస్తున్నాడు. చాలీచాలని జీతంతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు. ఇలాంటి కుటుంబాలను ప్రభుత్వం, ఎలక్ట్రిసిటీ సిబ్బంది అధికారులు అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలని విద్యుత్ శాఖలో పని చేస్తున్నటువంటి ఒప్పంద ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దండోరా సీనియర్ నాయకులు ఆంజనేయులు మాదిగ, దండోరా రాష్ట్ర నాయకులు డీకే సుందర్రాజు మాదిగ, టిఆర్ఎస్ నాయకులు అంజిబాబు,మీడియా మిత్రులు విరాజు, వెంకట రాములు, కిష్టఫర్ పాల్గొన్నారు.

## నిరసన దీక్షలు ప్రారంభం




**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 18, (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా కోర్టు సముదాయం నిర్మాణం కోసం పిజెపి కాలనీలోనే స్థలం కేటాయించాలనే డిమాండ్‌తో న్యాయవాదులు నిరసన దీక్షలు ప్రారంభించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ రఘురామి రెడ్డి ప్రారంభ ఉపన్యాసం చేసారు. అనంతరం వివిధ న్యాయవాదులు మాట్లాడుతూ బిజెపి కాలనీ లోనే కోర్టును నిర్మించాలని నిరసన దీక్షలో వారు మాట్లాడినట్టు న్యాయవాదులు తెలిపారు.

## నల్లమలలో చెంచులకు రగ్గుల పంపిణీ



**అచ్చంపేట, డిసెంబర్18, (జనంసాక్షి) :** నియోజకవర్గ పరిధిలోని సంగిడి గుండాల మేడిమల్కాల చెంచుపెంటలలో నివసిస్తున్న 75 చెంచు కుటుంబాలకు దాదాపు 32 వేల రూపాయల విలువగల ఉలన్ రగ్గులను హైదరాబాద్ కు చెందిన శివ రాచర్ల. వివేక్ రెడ్డి వారి మిత్రబృందం అడవులలో నివసిస్తు తీవ్ర చలికి ఇబ్బంది పడుతున్న వారికి రగ్గులు పంపిణీ చేశారుట రగ్గుల పంపిణీతో చెంచు పెంటలోని చెంచులు చలితో ఇబ్బంది పడుతున్న మమ్మల్ని గుర్తించి ప్రతి సంవత్సరం ఈ కాలంలో రగ్గులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు కార్యక్రమంలో మదన్ రెడ్డి మహేష్ అచ్చంపేట టీవీ5 రిపోర్టర్ చారకొండ బాలకృష్ణ పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

**మఖ్తల్ డిసెంబర్ 18 (జనంసాక్షి) :** పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి చేసిన సంఘటన మక్తల్ జక్లేర్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. ఎస్సై తెలిపిన ప్రకారం మక్తల్ మండలంలోని జక్లేర్ గ్రామ శివారులో ఈ నెల 17వ తేదీన సాయంత్రం సమయంలో నీరటి కుర్మయ్య వ్యవసాయ పొలంలో పేకాట అందరు బహార్ ఆడుతుండగా పక్క సమాచారంతో నారాయణపేట టాస్క్ ఫోర్స్, మక్తల్ పోలీస్ వారు అక్కడికి చేరుకొని ముగ్గురు వ్యక్తులను పట్టుకున్నట్లు తెలిపారు. వారి నుంచి 07 బైకులు, 04 సెల్ ఫోన్లు 3740 రూపాయలను స్వాధీనం చేసుకొని ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మక్తల్ ఎస్ ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

# కమనీయం.. శ్రీనివాసుని కల్యాణం



## గోవిందా... గోవిందా... శ్రీనివాస గోవిందా నామస్మరణతో మార్మోగిన రంగంపేట



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 18 (జనం సాక్షి):** గోవిందా... గోవిందా... శ్రీనివాస గోవిందా... అంటూ వెంకటేశ్వర స్వామి కీర్తనలతో రంగంపేట గ్రామం బుధవారం భగవత్ నామ స్మరణతో మార్మోగింది. మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని వాణిజ్య, వ్యాపార కేంద్రమైన రంగంపేటలో నూతనంగా నిర్మించిన తిరుమల రైస్ మిల్లు ను ముప్పిడి కృష్ణ–పుష్ప దంపతులు, ముప్పిడి నిఖిల్–శ్రేయ దంపతులు, ముప్పిడి భాస్కర్( సుభాష్)–నాగమణి దంపతులచే వివిధ రకాల పుష్పాలతో అలంకరించిన వేదికపై సత్యనారాయణ స్వామి వ్రతం తో పాటు వెంకటేశ్వర స్వామి కళ్యాణం, ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముప్పిడి కృష్ణ స్వగృహం ప్రక్కన నిర్మించిన మిల్లు లో తిరుపతి నుండి విచ్చేసిన వేద పండితులు కన్నుల చిన్న జీయర్ స్వామి శిష్యులు కాటూరి శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో శ్రీనివాస కళ్యాణం ఘనంగా నిర్వహించారు. రంగంపేట నుంచి తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శనం వరకు కథను కళ్లకు కట్టినట్లుగా వివరించారు. మరియు గ్రామ పురోహితులు నాగరాజు పంతులు మంత్రో చ్ఛరణల మధ్య గణపతి పూజ, వెంకటేశ్వర స్వామి పంచామృత అభిషేకం, సహస్రనామ పూజ, మహా అలంకరణ, తీర్థ ప్రసాద వితరణ అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. ఆహ్వానితులను ముప్పిడి కృష్ణ దంపతులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. వెంకటేశ్వర స్వామి పాటలతో మారు మ్రోగింది. ఆద్యంతం ఆధ్యాత్మికత ఉట్టిపడేలా.. దేవత మూర్తుల ఉత్సవ విగ్రహాలతో ప్రాంగణం మొత్తం శోభాయ మానంగా తీర్చిదిద్దారు. ప్రత్యేక పూజారులు పద్మావతి శ్రీనివాసుని కళ్యాణం కార్యక్రమాన్ని ఉదయం ప్రారంభమై మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్విరామంగా కొనసాగింది .



### రంగురంగుల పూలతో అలరించిన వేదిక

ప్రత్యేకమైన మండపం ఏర్పాటు చేసి సర్వాంగా సుందరంగా రంగు రంగుల పువ్వులతో అలంకరించారు. ముందుగా శ్రీ విఘ్నేశ్వర చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి విగ్రహానికి పాలాభిషేకం, నెయ్యాభిషేకం, నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అత్యధిక సంఖ్యలో భక్తులు కార్యక్రమానికి హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు.

### హాజరైన ప్రముఖులు

జిల్లా సివిల్ సప్లై అధికారి హరికృష్ణ, జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రారైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు రాష్ట్ర వైస్ కార్యదర్శి వీరేశం, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు వెంకటేశం ,మానస శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి,వేణు, జిల్లా అధ్యక్షులు స్టేట్ సెక్రటరీ వీరేశం,వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,పురుషోత్తం, అశోక్, గౌత శేఖర్, నాగరాజు,రాగం సిద్దేశం, రమేష్, వేణు, శ్రీనివాస్, బబ్లు, వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతి నిధులు, భారీ సంఖ్యలో అయ్యప్ప స్వాములు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



